

నేడు ప్రధాని మోడీ జన్మదినం

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 17- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 22 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## సాగు చేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త:**

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె.జానారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కె.జయవీర్‌రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు



సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ ,

మిగతా 2వ పేజీలో..



## బాగనే నొక్కిండు!

- విద్యుత్ శాఖ అధికారి ఇంట్లో కోట్లు!
- రూ.200కోట్లకు పైనే ఆస్తులు పోగు
- ఏసీబీ అధికారుల సోదాల్లో వెలుగు
- 2కోట్ల రూపాయల నగదు లభ్యం

2 లో..



2 లో..

## నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

- బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి**

**ట్రేడర్స్ అసోసియేషన్లకు డిప్యూటీ సీఎం భట్టి సూచన**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో విక్రమార్క మాట్లాడుతూ విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి



ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్య తరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు

మిగతా 2వ పేజీలో..

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

**పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు**

**బీజేపీది నకిలీ జాతీయ వాదమని ధ్వజం**

**హైదరాబాద్- నీలగిరివార్త:**

భారత రాజ్యాంగంపైన, సుప్రీం కోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగ



తించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టం చేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి,

మిగతా 2వ పేజీలో..

## అంధ విద్యార్థులకు వాయిద్యపరికరాలు



2 లో..

## పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

- మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం
- మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

2 లో..



## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

- గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

2 లో..



## సమాజంలో మహిళల పాత్ర కీలకం

- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వంచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన

మిగతా 2వ పేజీలో..

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

**కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి**

**కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈక్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమా వేశంలో మాట్లాడారు.



బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం

మిగతా 2వ పేజీలో..

## రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

- ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
- రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
- రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
- జనవరి నుంచి ఉధృతంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్
- చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త:**

రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండో రోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇక పోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ

మిగతా 2వ పేజీలో..

## విమోచన కాదు.. విలీనమే

- సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ

2 లో..




## బెట్టింగ్ యాప్స్ కేసు

- సోనూసూద్ సహా ఇద్దరు క్రెకటర్లకు ఇడి సమన్లు

2 లో..



## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

- ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం

తెలంగాణలో నలుగురు ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

2 లో..



# పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

## ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్‌ఎంఆర్ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఎసిబి సోదాలు

## 200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు.. 2కోట్ల నగదు పట్టివేత

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.



# అంధ విద్యార్థులకు వాయిద్య పరికరాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

# విమోచన కాదు..విలీనమే

## సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ

**హైదరాబాద్- నీలగిరివార్త :** సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని..విముక్తి దినంకాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు

## సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెల్లాయి.

# పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

- మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం
- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ -నీలగిరివార్త :**



పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య ఉన్న దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై తెలంగాణ మీడియా అకాడమి మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలో అత్యంత దుర్బల వర్గాల వారిపై ప్రభావం చూపుతుందన్నారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్‌లో ఉన్నారని, వారంతా వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మీడియా ప్రతినిధులు రిపోర్టింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారంతా దళారుల చేత మోసగించినవారై అన్నారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని ముందుగానే అత్యధిక డబ్బులు ఆశ చూపి వడ్డీ ద్వారా అప్పులు సమకూర్చి వారి జీవితాలను, వారి కుటు-ంబాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిని ఆయా యజమానులు మనుషులలాగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఇసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి వారి జీవితాలను చెరిపెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటు-ంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని వారికి విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. మరణించిన కార్మికుల అప్పులు వారి పిల్లలు, తోబుట్టు-వులు, తల్లిదండ్రులకు బదిలీ చేసి ఇంకా వేదిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గృహ పని మరియు నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటు-న్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోల బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించడం, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహాకారం అందించి బాధితులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు ఈ శిక్షణలో బోధించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఒఓః మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహాం, ఐజెఎస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

- గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన



**హైదరాబాద్- నీలగిరివార్త:** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు- కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్-1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి..

తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

మొదటిపేజీ తరువాయి..

దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడా తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరక ముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవ డం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు.

# సాగు చేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటిపేజీ తరువాయి..

ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూ లంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేలఎకరాల అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు..ండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురవుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.రాష్ట్రంలో మహిళా సంఘాలు 67లక్షల మంది మహిళలతో పనిచేస్తున్నాయని వివిధ రంగాలలో బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నా రని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు.

# బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

**నల్లగొండ- నీలగిరివార్త :** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

# బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయా లకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెంలో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు.

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

మొదటిపేజీ తరువాయి..

సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు.సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం
17.09.2025


# కట్టలు కట్టలుగా నగదు పట్టి వేత 200 కోట్ల ఆస్తులు గుర్తింపు

ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్

ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి 18 చోట్ల సోదాలు,

సోదాల తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్న డీఎస్పీ ఆనంద్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు ఆరోపణలున్నాయి.గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్,రంగారెడ్డి మెదక్, నల్లగొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.



# ఇండోర్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ను సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్టడీ టూర్ లో భాగం గా ఇండోర్ లో పర్యటిస్తున్న మేయర్ కార్పొరేటర్లు అధికారుల బృందం మంగళవారం ఇండోర్ లో సుమారు 15 ఎకరాల్లో నిర్మించిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ యూనిట్ ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ప్లాంట్ ను పర్యవేక్షిస్తున్న అక్కడి అధికారులు ప్లాంట్ నిర్వహణ తీరును తెలియజేస్తూ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి పి) యందు 550 టన్నుల తడి చెత్తను పిపిపి మోడ్ ద్వారా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) గా మార్పిడం జరుగుతుందని, దాదాపు ప్రతిరోజు 17 వేల కిలోల బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుందని, 15 ఎకరాల్లో ప్లాంటును ఏర్పాటు చేసి సేకరించిన తడి చెత్త ను వివిధ రకాల పద్ధతుల ద్వారా బయోగ్యాస్ గా మార్చి ఉత్పత్తి చేసిన గ్యాస్ ను వారి యొక్క రవాణా వాహనాలకు, పరిశ్రమలకు, గృహాల వినియోగానికి పంపించడం జరుగుతుందని బయోగ్యాస్ అనంతరం మిగిలిపోయిన చెత్త (సాలిడ్ వేస్ట్) ను కంపోస్ట్ గా మార్చి అట్టి ఎరువును కూడా విక్రయించడం జరుగుతుందని ప్లాంట్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీమ్ వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘనంగా సన్మానం

వేములవాడ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఘనంగా సన్మానించిన మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఇచ్చట మాదిగ రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా మెడికవర్ హాస్పిటల్స్ ప్రారంభం

హైదరాబాదు నీలగిరి వార్త

యూరప్‌లోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటిగా ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యంత హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు నగర వాసుల కోసం తమ 24 వ హాస్పిటల్ 300 పడకల వైద్య సేవలను సికింద్రాబాద్ కి విస్తరించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖా మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ ఆరోగ్యశాఖ %డ% కుటుంబ సంక్షేమ %డ% సైన్స్ %డ% టెక్నాలజీ దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర రవాణా %డ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు, కార్పొరేటర్లు కొర్వ హేమలత , కొంతం దీపికా , చీర సుచిత్ర శ్రీకాంత్ పాల్గొన్నారు.జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో తమ 24వ నూతన ఆస్పత్రిని ప్రారంభించడం చాలా అభినందనీయమని ప్రజలందరికీ ప్రాథమిక వైద్యం నుంచి అత్యాధునిక చికిత్సల వరకు సమానంగా అందించాలని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఈ యొక్క మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం కలిగిన ఈ హాస్పిటల్ రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.."సాధారణ ప్రజలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్స పొందగలిగే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం మెడికవర్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేసి, సమాజంలో విశ్వాసాన్ని పెంచుతారని నాకు నమ్మకం ఉంది అని అన్నారు. దామోదర రాజనరసింహ మాట్లాడుతూ..ఆరోగ్యరంగం అభివృద్ధి చెందితేనే ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఈ సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి అధునాతన వైద్య సదుపాయాలతో రోగులకు అండగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ఆరోగ్యరంగానికి ఇది మరొక ముఖ్యమైన మైలురాయి అని తెలిపారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.."ప్రజలకు చేరువలో ఉండే ఆసుపత్రులు మాత్రమే నిజమైన



ప్రజాసేవ చేస్తాయని మెడికవర్ ఈ కొత్త భవనం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉండటం అభినందనీయని తెలిపారు. ఇది రోగులలో విశ్వాసం కలిగించే కేంద్రంగా నిలుస్తుంది అని అన్నారు.అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. భారత దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ ని మేము ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నామని, ప్రతి సంవత్సరం లక్షలాది మందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నామని, రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్స్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుందని సంతోషం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతో మందికి నూతన జీవితాన్ని అందిస్తాయని అన్నారు. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నామని ధీమా వ్యక్తం చేశారు.

# బతుకమ్మ పండుగ నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బతుకమ్మ పండుగ నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఇంజనీరింగ్ సానిటేషన్ అధికారులతో బతుకమ్మ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లోని హన్మకొండ లో 26 ప్రాంతాల్లో వరంగల్ పరిధి లో 20 ప్రాంతాలను బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడానికి ఇప్పటికే గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో



శానిటేషన్ లో భాగం గా బతుకమ్మ ఆడుకునే ప్రాంతాలను శుభ్రం గా ఉంచడం తో పాటు విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని బుధవారం నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవం (తెలంగాణ విమోచన దినం)సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మేయర్ జెండా ను ఎగురవేస్తారని అందుకు అనుగుణం గా విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అన్నారు.వెయ్యి స్తంభాల ఆలయం లో పరిశీలన. హన్మకొండ లోని ప్రసిద్ధ వెయ్యి స్తంభాల ఆలయం లో కమిషనర్ కూడా బల్దియా అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి ఈనెల 21 న ఆలయం లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుక కు చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో చర్చించిన కమిషనర్ తగు సూచనలు చేస్తూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీటి వసతి తో పాటు సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కూడా సి హెచ్ ఓ అజిత్ రెడ్డి బల్దియా కూడా ఈ ఈ లు రవి కుమార్ భీమ్ రావు డి ఈ లు సారంగం సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ఏ ఈ లు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష సమావేశం: మధిర అభివృద్ధి భట్టి విక్రమార్క కృషితోనే తుపాకుల ఎలగొండ స్వామి

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 16

ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను విపులంగా వివరించారు. మధిర నియోజకవర్గంలో వంద, యాభై పడకల హాస్పిటల్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతి గ్రామాన్ని కలుపుతూ లింక్ రోడ్లు వేయడం భట్టి విక్రమార్క కృషి వల్లే సాధ్యమైందని ఆయన తెలిపారు. పేదలకు సొంతింటి కల నిజం కావడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఖమ్మం మాత్రమే కాదు, మధిరను కూడా అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఏకైక నాయకుడు భట్టి విక్రమార్క " అని తుపాకుల కొనియాడారు.బీఆర్ఎస్ పార్టీ



కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని సహించలేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో "వరి వేసుకుంటే ఉరి" అన్నవారు, ఇప్పుడు రైతులకండిస్తున్న యూరియా గురించి అసత్య ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రైతు పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని తుపాకుల స్పష్టం చేశారు. రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో పడిన సమయంలోనూ ప్రజలకు ప్రతి రూపాయి పంచుతూ ముందుకు సాగుతున్నది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకువస్తోందని వివరించారు.తుపాకుల మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి, రాష్ట్ర సంక్షేమం, రైతుల భరోసా అంటేనే కాంగ్రెస్ పార్టీ" అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

డా.చెన్నమనేని వికాస్ రావు డిమాండ్

1948 సెప్టెంబర్ 17తోనే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం రజాకార్లను ఓడించిన ప్రజల వీరత్వం మర్చిపోలేనిది

25 ఏళ్ల బీజేపీ పోరాటం విమోచన ఉద్యమ రజతోత్సవాల నిర్వహణ

మోదీ జన్మదినం సందర్భంగా వేములవాడలో రక్తదాన శిబిరాలు వికాస్ రావు పిలుపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని బీజేపీ నాయకులు డా. చెన్నమనేని వికాస్ రావు పిలుపునిచ్చారు. వేములవాడ టౌన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 1947న భారత్ స్వతంత్రం సాధించినా తెలంగాణ మాత్రం నిజాం నియంతృత్వం రజాకార్ల అకృత్యాల కింద నలిగిపోయిందని గుర్తు చేశారు. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైందని రజాకార్ల మూకలు ప్రజలను వరసలో నిలబెట్టి కాల్చివేయడం చెట్లకు కట్టి ఉరితీయడం మహిళలను అవమానించడం హత్యలు అత్యాచారాలు అఘాయిత్యాలు చేయడం వంటి దారుణాలు ఒక ప్రాంతానికి స్వేచ్ఛ లభించిన రోజంటే అది పండగగా జరుపుకోవాలని, అయితే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చినా ఈ రోజు ప్రత్యేకత లేకుండా నేటి తరానికి తెలియకుండా ఉంచారని విమర్శించారు. కర్ణాటక మహారాష్ట్రలో విమోచన దినోత్సవాలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు సంతుష్టీకరణ రాజకీయాలకు లొంగి వెనుకడుగు వేశారని డా. వికాస్ ఆరోపించారు. 1998లో బీజేపీ తొలిసారి సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలని తీర్మానించిందని సీహెచ్ విద్యాసాగర్ రావు నేతృత్వంలో పెద్దఎత్తున ఉద్యమాలు జరిగాయని, ఆ తరువాత కూడా నల్లు ఇంద్రసేనా రెడ్డి బండారు దత్తాత్రేయ జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగాయని వివరించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలు అధికారికంగా విమోచన దినోత్సవం జరుగుతుందని భావించారని కానీ కేసీఆర్ ఒవైసీల ఒత్తిడికి తలొగ్గి తెలంగాణ ప్రజల ఆశలు వమ్ము చేశారని మండి పడ్డారు రజాకార్ల వారసులైన ఎంఐఎంకు భయపడి కేసీఆర్ స్వరం మార్చారని రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పక్కదారి పట్టించేలా ప్రజా పాలన దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహిస్తోందని విమర్శించారు. 2017లో అమిత్ షా 2018లో రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని చివరికి 2022లో ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ చొరవతో తొలిసారి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరిపిందని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అమిత్ షా జాతీయ జెండా ఆవిష్కరించారని అప్పటి నుండి కేంద్రం ప్రతీ ఏడాది వేడుకలు నిర్వహిస్తోందని చెప్పారు ఈసారి బీజేపీ 25 ఏళ్ల ఉద్యమ రజతోత్సవాలను జరుపుకుంటోందని నిజాం రజాకార్లను ఎదిరించిన యోధులను స్మరించు కుంటూ సెప్టెంబర్ 17ను ఘనంగా జరపాలని డా వికాస్ పిలుపునిచ్చారు అలాగే ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడ నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అందరూ విస్తృతంగా పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ జిల్లా



ఉపాధ్యక్షుడు మార్త సత్తయ్య మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ జిల్లా కార్యదర్శి సురేందర్ రావు వేములవాడ టౌన్ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ అర్బన్ మండల అధ్యక్షుడు శేఖర్ రూరల్ మండల అధ్యక్షుడు పరమేష్ చందుర్తి మండల అధ్యక్షుడు విజేందర్ కోనరావుపేట మండల అధ్యక్షుడు బాలాజీ రుద్రంగి మండల అధ్యక్షుడు వేణు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మహేష్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కృష్ణ స్వామి రాకేష్ గొట్టె రాంచందర్ లింగంపల్లి శంకర్ రాజిరెడ్డి మాజీ కౌన్సిలర్ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ధి పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా 50వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండ చేయడం, మహిళలపై అత్యాచారాలు, పురుషులను చంపడం వంటివన్నీ జరిగాయి. దీనిని తెలియచేయడం ఏదో మతానికి వ్యతిరేకం ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

# విమోచనపై మాటమార్చిన నేతలు

## తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

## బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

**హైదరాబాద్,సెప్టెంబర్16నీలగిరి వార్త ప్రతినిధి**

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# సర్వప్రాణకోటి హితంగా సాగాలి !

**తిరుమల,సెప్టెంబర్16నీలగిరి వార్త ప్రతినిధి**

సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష. సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. 'నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి. అప్పుడే సంతృప్తి మిగులుతుంది.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం కి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుదర్శనం సీతారాం కుమార్ ను ఆపన్న ప్రదీనా బ్రాహ్మణ సంఘం ఘనంగా సత్కరించింది. ప్రభుత్వ మాజీ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, జాతీయ సంస్కృతి కళాశాల విశ్రాంత విసి కృష్ణమూర్తి , ధర్మగిరి వేదపాఠశాల విష్ణు బట్టర్ తదితరులు సీతారాం కుమార్ సేవలను కొనియాడి ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తింపు ప్రశంసనీయమన్నారు. అనకాపల్లి జివిఎంసి మెయిన్ స్కూల్లో తెలుగు పండితులుగా పనిచేస్తున్న సుదర్శనం సీతారాం కుమార్ ను సహచర ఉపాధ్యాయులు అభినందించారు.




# యూరియా, స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని నరసయ్యపేట దుడ్డుపాలెం లక్ష్మీపురం తదితర గ్రామాల్లో రైతాంగానికి యూరియా, రేషన్ వినియోగదారులకు స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ రైతాంగానికి అవసరమైన యూరియా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందని తెలిపారు. మండలంలో రైతు సేవ కేంద్రాలు, ప్రాథమిక సహకార సంఘాలలో ప్రస్తుతం 25 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. యూరియా కోసం రైతాంగం ఆందోళన పడవద్దని, వ్యవసాయాధికారుల సూచనల మేరకు. .. అవసరమైన యూరియా మాత్రమే వాడాలని రైతాంగానికి సూచించారు. రేషన్ కార్డుల స్థానంలో బహుళ ప్రయోజనాలు కలిగిన స్మార్ట్ కార్డుల వినియోగంపై అవగాహన కల్పించి, పంపిణీ చేశారు. స్మార్ట్ కార్డులు వాడకంతో అవినీతిని అరికట్ట వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులు, డీలర్లు, సర్పంచ్ లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

## సామాన్యులకు సకాలంలో

## దక్కని దర్శనం

## విఐపిల సేవలో తరిస్తున్న పాలకవర్గం

**తిరుమల,సెప్టెంబర్16నీలగిరి వార్త ప్రతినిధి**

ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య భక్తుల పేరు చెప్ప, విఐపిల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి –భక్తుడికి మధ్యన టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపిలు రావడం,వారికి సమయంకేటాయించడం పరిపాటిగా మారింది. తిరుమలకు సంబంధించిన అనేక విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ ఇవోలు గతంలో లేవనెత్తిన అంశాలను
మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలో అదే జరిగింది. ఇప్పుడుమళ్లా టిడిపి పాలనలోనూ అదే జరుగుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేక పోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్నీ ఎక్కడికి పోతున్నాయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. గంటలు, రోజులు తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతుంటే, విఐపిలు స్వేచ్ఛగా, సులువుగా దర్శనం చేసుకుని వెళుతున్నారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అసవరం ఉంది.

# ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హామీలను నమ్మి ప్రజల కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని కొవ్వూరు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తు.. రాష్ట్రంలో అన్నింటా మాఫియా పాలన సాగుతుందని తలారి వెంకట్రావు ప్రశ్నించారు. . తాళ్లపూడిలో మంగళవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించా వైఎస్సార్‌సీపీ కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు , మండల నాయకులు కలిసి గ్రామంలో రచ్చబండ నిర్వహించి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ చెయ్యనివి చేసినట్టు రాజమౌళి సినిమా సెట్టింగ్‌లా గ్రాఫిక్‌లో చెప్పడం చంద్రబాబుకు అవలాటని అన్నారు. నిరుద్యోగులకు ఏటా లోలాది ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి ఇస్తానని ఇచ్చాడా లేదు కాదా ఇది మోసం కాదా అన్నారు. అమ్మ ఒడి ద్వారా 87 లక్షల మందికి అందరికి అందజేసాడు. కానీ 67 లక్షల మందికే ఇచ్చాడు. ఇది మోసం కాదా అన్నారు. మాట ఇస్తాడు కానీ నేరవేర్చడు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కంఠమణి రమేష్‌బాబు, పార్టీ జిల్లా ఉపాధ్యకుడు కాకర్ల వెంకటేశ్వరావు, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు వంబోలు పోసిబాబు, గూడా విజయరాజు, యాళ్ల బాబురావు, పిట్టా శ్రీనివాస్, పరిమి సోమరాజు, సర్పంచ్ లు కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, తిగిరిపల్లి వెంకట్రావు, గ్రామకమిటీ అధ్యక్షుడు వనిమిరెడ్డి శ్రీను, ముఖ్య నాయకులు తోట రామకృష్ణ, సిద్ధం శెట్టి కృష్ణ, కొసన శివ, చిట్టూరి అన్నవరం, కవల నాగేశ్వరావు, బండ్రేడ్డి సత్యనారాయణ, గ్రామానికి చెందిన నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అహ్మద్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు మరియు నాయకులు జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ కార్యక్రమం స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మరియు ప్రాంత అభివృద్ధికి కృషి చేయడంలో భాగంగా జరిగింది. దమ్మాయిగూడ నుండి అహ్మద్‌గూడాకు వెళ్లే దగ్గరి మార్గమైన డంప్‌యార్డ్ వెనుక ఉన్న రోడ్డు ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతోంది. ఈ రోడ్డుపై స్ట్రీట్ లైట్లు లేకపోవడం, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్థలం ఉండటం వల్ల రాత్రి సమయంలో ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు భయపడుతున్నారు. చీకటి కారణంగా ఈ ప్రాంతంలో మద్యం సేవనం, గంజాయి వినియోగం వంటి అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులు ఈ మార్గాన్ని ఉపయోగించడానికి ఇబ్బంది పడుతున్నారని ప్రెస్ క్లబ్ సభ్యులు గమనించారు.

ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ ప్రాంతంలో స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మరియు డంప్‌యార్డ్ నుండి రాజీవ్ గృహ కల్ప వరకు సీసీ రోడ్డు నిర్మించాలని వారు జిహెచ్‌ఎంసి కమిషనర్‌ను కోరారు. ఈ చర్యలు ప్రజల భద్రతను మెరుగుపరచడమే కాకుండా, ఈ మార్గాన్ని ఉపయోగించే వారి సౌకర్యాన్ని కూడా పెంచుతాయని వారు విశ్వసిస్తున్నారు. అలాగే, ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం మరియు లైటింగ్ సౌకర్యాలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరియు సమాజ సంక్షేమానికి దోహదపడతాయని వారు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నుండి 2వ బ్లాక్‌కు చెందిన సందీప్, 1వ బ్లాక్ నుండి సంతోష్, 6వ బ్లాక్ నుండి శంకర్, మరియు 19వ బ్లాక్ నుండి నర్సింగ్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్థానిక నాయకులు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు జిహెచ్‌ఎంసి అధికారులు తమ వినతిని సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా స్థానిక సమాజంలో సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని వారు నమ్ముతున్నారు.



## పేదలకు సి ఎం ఆర్ ఎఫ్ నిధులు ఒక వరం - ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 16 :**

పేదలకు సి ఎం ఆర్ ఎఫ్ నిధులు ఒక వరం అని ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయం లో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైనా చెక్కులను అందించారు. పెద్దెముల్ మండల్ ఇందుర్ గ్రామానికి చెందిన చాంద్ బీ కరోనా సమయంలో మరణించగా వారి కుమారులు మహమూద్ అలీ,మోసిన్ లకు 60 వేల రూపాయలు, తాండూర్ పట్టణం కుమ్మరి గల్లీ కీ చెందిన షాద్ అలీ కీ 60 వేల రూపాయల విలువైన చెక్కును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నా ప్రతి పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదలుకు వరం లాంటిది అని అన్నారు.



## పెద్దేవంలో పశువుల ఆరోగ్యంపై నిపుణుల పర్యవేక్షణ డా. టి. శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో పాడి గేదెలలో ఇటీవల కొన్ని వ్యాధి లక్షణాలు కనిపించాయి. ఆగస్టు 24, 2025 న మొదటిసారిగా ఎడమ మెడపై తెల్లటి మచ్చలు గమనించబడ్డాయి. మూడు నుండి నాలుగు రోజుల చికిత్సకు స్పందించకపోవడంతో తొమ్మిది గేదెలు మృతిచెందాయి.రైతుల ఫిర్యాదు అందిన వెంటనే పశుసంవర్ధక శాఖ వైద్య బృందం గ్రామానికి చేరుకొని పరీక్షలు నిర్వహించింది. మొత్తం 15 గేదెలలో ఇలాంటి లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. రక్తం, పేడ, గడ్డి, దాణా, నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపగా, పేడ పరీక్షల్లో పొట్ట జలగ వ్యాధి నిర్ధారణ అయ్యింది. దానికి అనుగుణంగా చికిత్స ప్రారంభించారు. సెప్టెంబర్ 3, 2025 న కాకినాడ ప్రాంతీయ పశువ్యాధి నిర్ధారణ ల్యాబ్ అధికారులు గ్రామాన్ని సందర్శించి మరిన్ని నమూనాలు సేకరించారు. అదే రోజున నీటి నమూనాలు పరీక్షించగా, రెండు చోట్ల తక్కువ మోతాదులో హానికర రసాయనాలు ఉన్నట్లు గుర్తించారు, సెప్టెంబర్ 13, 2025 న విజయవాడ జీవశాస్త్ర పరిశోధనా సంస్థ నిపుణులు పరిశీలనలు జరిపి వైద్య సూచనలు ఇచ్చారు. సెప్టెంబర్ 15, 2025 న గన్నవరం శ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం విభాగాధిపతులు గ్రామానికి విచ్చేసి రైతులతో మాట్లాడి నమూనాలు సేకరించారు. వారు ప్రస్తుతం జరుగుతున్న చికిత్సపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రస్తుతం కొత్త కేసులు నమోదు కాలేదు. ఇప్పటికే బాధపడుతున్న గేదెలలో మూడు గేదెల ఆరోగ్యం కొద్దిగా మెరుగుపడింది.రైతులు ఆందోళన చెందవద్దు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. ఎమర్జెన్సీ లేదా సమాచారం కోసం పశు సంవర్ధక శాఖ కంట్రోల్ రూమ్ సెల్ 9951505099 ను సంప్రదించగలరు.

## ఆది గణపతి కి రూ.30 వేలు విరాళం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం పట్టణంలో సి.డి.ఎం కమ్యూనిటీ, సద్భావ టీం ఆధ్వర్యంలో హార్డింజి రెస్ట్ హౌస్ లో నెలకొల్పిన 63 అడుగుల ఆది గణపతికి, ...బీవైసిపి నాయకులు, కార్యకర్తలు నుంచి సేకరించిన రూ.30,000లు విరాళాన్ని ఎంపీపి గాడి కాసులమ్మ టీం అడ్మిన్ కొప్పాక రాజేష్ కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణపతి నవరాత్రులు కార్యక్రమం ఎంతో ప్రశంసనీయమైనదన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కుమారి, వసుమర్తి శ్రీను, కొప్పాక భగవాన్, డోనర్స్, శరగడం సిమ్మి నాయుడు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఏడువాక సత్యారావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), పందిరి శ్రీను, సింగంపల్లి రాంబాబు, యలమల సత్తిబాబు, మంగళగిరి చలపతి కుమార్, నాయకులుపాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే "స్పెషల్ సర్చ్" లు ఏర్పాటు చేయడం జరుగుతుంది - డిఐజి, ఛార్మినార్ జోన్-5, తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వార్షిక తనిఖీలలో భాగంగా, గౌరవ డిఐజి, ఛార్మినార్ జోన్ (జోన్ – 5), తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్ ఈరోజు జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు మరియు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల




నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్‌పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి. ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నా భార్య గర్భవతి ఇప్పుడు శవం దగ్గరకు పోవద్దట!

పాడె మోయడానికి వెనకడుగు వేయడంలో ఐన వారూ దూరంగానే!

ఒకప్పుడు మృతదేహాన్ని మోయడం పుణ్యంగా భావించిన నేపథ్యం?

పెరిగిపోయిన మూఢత్వంతో శవం ముట్టుకోవటమే తప్పన్న విధంగా!

విచిత్రమైన వివిధ కారణాలతో తలా ఒక విధంగా తప్పించుకునే వైనం?

పెరిగిన సాంకేతికత ముప్పుతో ఒక వైపు ప్రపంచమే కుగ్రామం?

పుట్టెడు బలగమున్నా పట్టుమని పది మంది కూడక తప్పని తిప్పలు?

పట్టణాలు,నగరాల్లో శవయాత్ర పరిస్థితి మరీ దుర్భరం,దయనీయం

అనేక నిబంధనలతో అంత్యక్రియల సమయంలో తప్పించుకునే యత్నం

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

ఎవరైనా చనిపోతే బంధుమిత్రులే కాదు ముఖ పరిచయం ఉన్నవారు సైతం అంత్యక్రియల్లో పాల్గొనేవారు. కాసేపైనా పాడెను మోసేవారు. కనీసం ఓ చేయితో పాడెను పట్టుకుని నాలుగడుగులన్నా వేసేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. అంత్యక్రియల్లో పాల్గొనడానికి చాలామంది ఇష్టపడడం లేదు. శవాన్ని మోయడానికి దగ్గరి బంధువులూ ముందుకు రావడం లేదు. దీంతో ఆ నలుగురి కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి దాపురించింది. పెరిగిన సాంకేతికత ముప్పుతో ఒక వైపు ప్రపంచమే కుగ్రామం? పెరిగిన సాంకేతికతతో ఓవైపు ప్రపంచమే కుగ్రామంగా మారిపోగా మరోవైపు మనుషుల మధ్య మాత్రం దూరం పెరిగిపోతోంది. గతంలో ఎవరో తెలిసిన వారు చనిపోతేనే తల్లడిల్లిపోయిన గుండెలు ఇప్పుడు దగ్గరి వారు దూరమైతే కనీసం అంత్యక్రియల్లో పాల్గొనడానికి కూడా ఆసక్తి చూపడం లేదు. మనుషుల్లో పెరిగిన స్వార్థం కావచ్చు, మూఢ విశ్వాసాలు కావచ్చు చావు దగ్గరకు వచ్చేసరికి దగ్గరివాళ్లు సైతం దూరం గా ఉంటున్నారు. ఎంత బలగం ఉన్నా, ఎంతమంది ఆత్మీయులు ఉన్నా అంత్యక్రియలకు వచ్చేవారి సంఖ్య తగ్గిపోతోంది. వచ్చిన వారు కూడా దూరం నుంచే చూసి వెళుతున్నారు. ఏదో కొద్దిమంది మాత్రమే అంత్యక్రియలు అయ్యేదాకా ఆగుతున్నారు. వారు కూడా దూరంగా ఉండి అంత్యక్రియలు ఎప్పుడు పూర్తవుతాయోనని ఎదురు చూస్తున్నారు.

**పెరిగిపోయిన మూఢత్వంతో శవం ముట్టుకోవటమే తప్పన్న విధంగా!**

ఇప్పుడు మనుషుల్లో తెలియని మూఢత్వం పెరిగిపోయింది. చాలామంది శవం దగ్గరకే రావడం లేదు. దూరం నుంచి కుటుంబ సభ్యులకు ముఖం చూపించి వెళుతున్నారు. మరికొందరు వచ్చామా? వెళ్లామా? అన్నట్టుగా ఉంటున్నారు. పాడె మోసేందుకు నలుగురు వ్యక్తులు కరువవుతుండడంతో ప్రతిచోటా శవాలను తీసుకువెళ్లేందుకు వైకుంఠరథాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఇంటి దగ్గరి నుంచి వైకుంఠరథం దగ్గర దాకై నా మోయాల్సిందే కదా! అలాగే దింపుడు కల్లంనుంచి వైకుంఠధామం వరకు మోసుకు వెళ్లాల్సిందే కదా! ఇలాంటి పరిస్థితుల్లో ఆ నలుగురి అవసరం ఎంతో ఉంటుంది. కొన్ని కుటుంబాల్లో శవం మోయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో నలుగురు జమయ్యే దాకా ఎదురుచూడాల్సిన పరిస్థితులు కనబడుతున్నాయి.

పట్టణాలు,నగరాల్లో శవయాత్ర పరిస్థితి మరీ దుర్భరం,దయనీయం గ్రామీణ ప్రాంతాల్లో ఎవరు చనిపోయినా అంత్యక్రియలకు కొంతమందయినా హాజరవుతున్న పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యం శవాన్ని మోయడానికి ఇబ్బందులు ఎదురవడం లేదు. అయితే పట్టణాలు, నగరాల్లో అయితే దయనీయమైన పరిస్థితి ఉంటోంది. ఎవరైనా చనిపోతే ఇంటి చుట్టుపక్కల వారు కూడా పట్టించుకోవడం లేదు. బంధువులు వచ్చేదాకా ఇంటి దగ్గర నలుగురు జమ కావడం లేదు. ఏర్పాట్లు చేయాలని ఎవరూ ముందుకు రావడం లేదు. బంధువులు, స్నేహితులు వచ్చినా, ఎంతమంది ఉన్నా కొన్నిసార్లు ఇంట్లో నుంచి శవాన్ని పాడైపె పడుకోబెట్టడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు.

**అనేక నిబంధనలతో అంత్యక్రియల సమయంలో తప్పించుకునే యత్నం**

అంత్యక్రియల సమయంలో ఎవరూ ఉండకపోవడంతో కొన్ని కుల సంఘాలు కట్టుబాట్లను ఏర్పాటు చేసుకుంటున్నాయి.





కొన్ని కాలనీల్లో కుల సంఘాలు ఎక్కువగా చావుల కోసమే నిలబడుతున్నాయి. సంఘంలో సభ్యులుగా ఉన్న వారి కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ప్రతి సభ్యుడు తప్పనిసరిగా హాజరుకావాలన్న నిబంధనలు పెడుతున్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటి దగ్గర, అంత్యక్రియలకు వెళుతుండగా మార్గమధ్యలో, అలాగే వైకుంఠధామం వద్ద ఇలా మూడు, నాలుగుసార్లు హాజరు తీసుకుంటున్నారు. అయితే శవాన్ని మోయాలన్న నిబంధన పెడితే రావడం కూడా తగ్గిపోతుందని ఆ ఒక్కటి మినహాయించినట్టు ఓ కుల సంఘం పెద్దమనిషి విలేకరులతో తన ఆవేదన వ్యక్తంచేశాడు

**విచిత్రమైన వివిధ కారణాలతో తలా ఒక విధంగా తప్పించుకునే వైనం?**

దగ్గరి బంధువులు చనిపోయినా సరే కొందరు పాడె మోయడానికి ఏవో కారణాలు చెబుతున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఒక పెద్దాయన చనిపోగా దగ్గరి బంధువు ఒకరు దూరాన నిల్చుని చూస్తున్నాడు. పిలిచినా దగ్గరికి రాకపోవడంతో ఒకాయన అతడి వద్దకు వెళ్లి మీ దగ్గరి వాళ్లు కదా శవం మోయడానికి ఎవరూ లేరు. నాలుగు అడుగులు మోయరాదే! అని బతిమాలాడు. నేను మొన్ననే ఇంటి నిర్మాణానికి గడప ఎక్కించిన. చావుకే వెళ్లొద్దని అందరు అంటున్నా ఇక్కడిదాకా వచ్చిన. శవం మోయద్దటా! అని సమాధానం చెప్పి మెల్లిగా జారుకున్నాడు. మరో సంఘటనలో ఓ వ్యక్తి శవాన్ని మోయడానికి రావాలని అందరూ పిలుస్తుంటే మొన్ననే నా బిడ్డ పెళ్లి అయ్యింది. కాళ్లు కడిగిన. శవం మోయద్దని అంటున్నరు. అందుకే దూరంగా ఉన్న అని మరణించిన అతని వంశానికి చెందిన వ్యక్తి సమాధానమిచ్చాడు. ఇంకోచోట ఓ వ్యక్తి చనిపోయాడు. రోజూ కలిసి తిరిగిన దోస్తు మాత్రం మృతదేహం దగ్గరికి వచ్చి దూరంగా నిల్చున్నాడు. దోస్తు అమ్మా, నాన్నను ఓదార్చడానికి కూడా వెళ్లలేదు. ఇద్దరు రోజూ కలిసి తిరిగేవారు కదా ఎందుకు రావడం లేదు అని అడగ్గా నా భార్య గర్భవతి ఇప్పుడు శవం దగ్గరకు పోవద్దట శవాన్నిమోయద్దట అందుకే దూరంగా ఉన్న అని చెప్పాడు. కొన్నాళ్ల క్రితం ఒకాయన చనిపోతే దగ్గరి బంధువులకు సమాచారం ఇచ్చారు. ఒకాయన రాకపోవడంతో ఆయనకోసం ఎదురుచూడసాగారు. ఫోన్లు చేస్తే సమాధానం ఇవ్వడం లేదు. చివరికి తేలింది ఏమంటే సదరు వ్యక్తి ఇంటి నిర్మాణం పూర్తయ్యింది. మరో వారంలో గృహ ప్రవేశం ఉంది. అందుకే ఆయన అంత్యక్రియలకు రాలేదు. ఇలా ఏదో ఒక సాకుతో దగ్గరివారి అంత్యక్రియల్లోనూ చాలామంది పాల్గొనడం లేదు. చివరి చూపు కోసం వచ్చినా పాడె మోయడానికి ముందుకు రావడం లేదు.

## మాల మహానాడు జిల్లా విస్తృత స్థాయి సమావేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గా నీరటి శ్రీనివాస్ ఎన్నిక

ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూర్ లోని ఓ ఫంక్షన్ హాలులో మాల మహానాడు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ వల్ల మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పునరాలోచించి సవరించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా నీరటి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంగ కిరణ్ ఉపాధ్యక్షులుగా మూల కిషోర్ వంకాయల మహేష్ ప్రధాన కార్యదర్శిగా గూడ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిగా ఎడ్ల రాజకుమార్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా బత్తుల కమలాకర్లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో 12 మండలాల అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామగుండం బల్దియాలో కాంట్రాక్టర్ల రింగ్ ?

రు13.70 కోట్లపనులకుసంబంధించి టెండర్లు ప్రభుత్వ ఆదాయానికి గండి

అధికార పార్టీ కనుసన్నల్లో కుమ్మక్కు అయ్యారని ఆరోపణలు

విజిలెన్స్, సీడీఎంఏకు ఫిర్యాదు చేస్తామన్న మహిళా కార్పొరేటర్



రామగుండం నగర పాలక సంస్థలో చాలా కాలం తర్వాత మళ్లీ కాంట్రాక్టర్లు రింగ్‌కు పాచికలు వేసినట్లు తెలిసింది. అధికార పార్టీ కనుసన్నల్లోనే అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. దాదాపు రూ.13.70 కోట్ల పనులకు సంబంధించి టెండర్ లతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు రంగం సిద్ధమైనట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. దీనితో సుమారు రూ.1.50 కోట్లు చేతులు మారుతున్నాయని, తక్కువ పర్సంటేజీ లెస్ తో నిబంధనలకు విరుద్ధంగా అనర్హులైన కాంట్రాక్టర్లకుపనులు అప్పగిస్తున్నట్లు 25వ డివిజన్ మాజీ మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీడీఎంఏ, విజిలెన్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మీడియాకు ఆమె వెల్లడించారు. అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లకు మాత్రమే పనులు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఆర్సీసీ పైపులు ఉండగా, వాటిని మార్చి మట్టి పైపులు పెట్టి కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధంగా టెండర్లను అప్పగించడంలో అధికారుల పాత్ర దాగి ఉన్నట్లు ఆరోపించారు.

## గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఆర్డీవో

దేవరకొండ నీలగిరి వార్త

గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్ ను దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డెన్ శేఖర్ రెడ్డితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంటగది స్టోర్ రూమ్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ భోజనం పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని తెలిపారు. విద్యార్థినీలతో కలిసి ఆయన భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు కే టి ఎస్ విద్యార్థిని

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర మండలి విద్యా పరిశోధన మరియు శిక్షణ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ సెమినార్ 2025 జిల్లా స్థాయిలో దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని షాపీయా కౌశల్ కౌసర్ ప్రదర్శన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైంది. " క్వాంటం యుగం ఆరంభం అవకాశాలు మరియు సవాళ్లు"అనే అంశంపై జరిగిన సెమినార్ లో షాపియా కౌసర్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 18న డిపార్ట్మెంట్ ఆఫ్ మాథెమాటిక్స్ అండ్ సైన్స్ గోదావరి హోల్ ఎస్ ఇ ఆర్ టి హైదరాబాదులో పాల్గొనడానికి భారత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సీమర్ల రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం షాపియా కౌసర్ ను అభినందించారు.



## టీ.ఎస్.యు.టి.ఎఫ్.ఉపాధ్యాయ సభ్యత్వ సేకరణ

ఉపాధ్యాయులకు అండగా టీ.ఎస్. యు.టి.ఎఫ్.యూనియన్ సంఘం

జిల్లాప్రధానకార్యదర్శి ఎస్ అనిల్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 16

మునగాల: మునగాల మండలంలోని కస్తూరిబా పాఠశాల మునగాల మోడల్ స్కూల్ జెడ్ పి హెచ్ ఎస్ గణపవరం, జడ్పీహెచ్ఎస్ ఎం.పీ.పీ.ఎస్. కొక్కిరేణి, జెడ్పిహెచ్ఎస్ నారాయణగూడెం, జడ్పీహెచ్ఎస్ బరాకతి గూడెం, జడ్పిహెచ్ఎస్ ముకుందాపురం, జడ్పీహెచ్ఎస్ ఆకుపాముల, పాఠశాలలో టీ.ఎస్.యుటిఎఫ్. సభ్యత్వ సేకరణ చేయనైనది, ఈ సభ్యత్వ సేకరణలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లాకార్యదర్శి పాండురంగాచారి, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, అదేవిధంగా కార్యకర్తలు తొగరు ప్రవీణ్, లక్ష్మణా చారి, రామకృష్ణనాయక్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులచే కూరగాయల ప్రదర్శన

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం నాడు విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం బజార్ అనే హిందీ పాఠానికి వారి చేత ప్రయోగం చేయించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్కెట్లో లభించే కూరగాయలు గుడ్లు, ఉల్లిగడ్డలు, పప్పులు, నూనె వంటి వాటి ధరలు వాటి పేర్లు ప్రదర్శనలో వుంచారు. వాటిని ఎలా తూకం వేసి అమ్మాలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాక్య ఆంధ్రయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహించామని, విద్యార్థులకు మార్కెట్లలో లభించే వస్తువులు వాటి ధరలు తెలియడం కోసం ఈ వస్తువులను ప్రదర్శన చేయించామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, పద్మ, లింగమూర్తి, కృష్ణారెడ్డి, పద్మావతి,శ్రీశైలం, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తాడువాయి భ్రమరాంబిక మల్లికార్జున స్వామిదేవాలయం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్

త్వరలో దేవాలయశాఖఅధికారి తాడువాయి గ్రామానికి రాక

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 16

మునగాల:మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో శీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిదేవాలయంను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖమంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారం తో సోమవారం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ చేశారు.శాతావహన కాలం నాటి తాడ్వాయి శీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం శిథిల వ్యవస్థను ఉన్నందున దేవాలయం పునర్నిర్మాణం చేపట్టెందుకు దేవాదాయ శాఖ నుండి త్వరగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా ఇప్పటి వరకు తాడ్వాయి శీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయం దేవాదాయశాఖలో ఎన్రోల్మెంట్ కాలేదు. కేవలం ఆలయ పూజారికి ధూప,దీప,నైవేద్యాల, పేరుతో పూజారికి జీతాలు ఇస్తున్నారు.అతిత్వరలో దేవదాయశాఖఅధికారి తాడ్వాయి గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందింది.




## ఆరోగ్యమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు కార్యక్రమం జయప్రదం చేయండి

మునగాల మండల స్థాయి అధికారుల సమావేశం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 16

మునగాల: సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం మొదలవుతుంది ఈకార్యక్రమంలో మహిళలకు వైద్య ఆరోగ్యసేవలుఅందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్య సేవలు సులభంగా అందజేయడం దీనిలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేటట్లుగా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని రేపాల మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మరియు డాక్టర్ రవీందర్ తెలిపారు, ఈఎన్టి నేత్ర పరీక్షలు రక్తపోటు రక్తంలో చక్కెర మరియు దంత పరీక్షలు నోటి రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు రక్తహీనత పరీక్షలు తెలియ మానవ సేవలు టీ.బి.పరీక్ష సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయించబడును ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయటం జరుగుతుందని డాక్టర్ వినయ్ కుమార్ మరియు డాక్టర్ రవీందర్ తెలిపారు, మండలపరిషత్ అభివృద్ధిఅధికారి రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ,ఈకార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని ఆరోగ్య సేవలు అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు, మండల రెవెన్యూఅధికారి సరిత మాట్లాడుతూ,ఈకార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని వైద్య సేవలు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు,ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణఅధికారి బి భాస్కర్ రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శలు

నీలగిరివార్త ఎల్లారెడ్డి:

నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట్ గ్రామంలో అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన రాజంపేట పోచయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన రాజంపేట యాదగిరి కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్ కి గురై చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించి ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. అనంతరం వెంకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి తల్లి మరియు జలాల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ తల్లి మరణించడం జరిగింది. పైన తెలిపిన వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారు. ఈ కార్యక్రమాలలో నాగిరెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సిద్దయ్య, వంశీకృష్ణ గౌడ్, మంగళ యాదగిరి, సంతోష్ గౌడ్, వెంకటరెడ్డి, హనుమంత్ రెడ్డి, కాంత్ రెడ్డి, మోతే శ్రీనివాస్,ఫరీద్, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొనడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సంజయ్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడంరాములు మాట్లాడుతూ అందరికీ వైద్యం లయన్స్ క్లబ్ ద్వారా అందించాలనే ఉద్దేశంతో శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా 75 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయగా 12 మందికి కంటి శాస్త్ర చికిత్సలకు గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, చైర్మన్ ట్రైబల్ హెల్త్ ఎం జె ఎఫ్ డాక్టర్ లయన్ పీజే సామ్సన్, డిసి పగిడిమర్రి రఘురాములు, ఆప్తమలిస్టు హరి, కాలనీవాసులు ముసిని అంజన్, పగిడిమర్రి శివ ,జెల్ల ఆంజనేయులు, వనం శ్రవణ్ కుమార్, గుర్రం శంకర్ , కుమార్, వనం మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## అన్నిధానాలలో కన్నా అన్నదానం గొప్పది.

మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

నీలగిరి వార్త, సూర్యాపేట:-

అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఆయన సతీమణి జాయింట్ కలెక్టర్ సంతోషి శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ దివంగత కల్నల్ సంతోష్ బాబు మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబుని స్మరిస్తూ ఆయన తిథి రోజు వారి సతీమణి సంతోషి వారి కుటుంబసభ్యులు ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రానున్న అమావాస్య సందర్భంగా పితృదేవతలకు అన్న సమర్పణ చేస్తే వారి ఆత్మ శాంతిస్తుందనే నమ్మకంతో కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో పలు సందర్భాలలో అనేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న శ్రీ భానుపురి సేవా బృందం నిర్వాహకుడు శ్రీరంగం రామును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముకరం, పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ, వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పిత మర్రి గుడ తాగునీటి సమస్య పరిష్కరించండి

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

పిత మరి గూడ గ్రామంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లాఉపాధ్యక్షుడు.టి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలం కురిడీ పంచాయతీలోని పరిధిలోనున్న పితామర్రిగూడ గ్రామంలో .గిరిజన సంఘం ఆధ్వర్యంలో కాళీ బిం దే లతోమంగళవారం ఆందోళన.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల నుంచిమంచి నీరు బావి మరమ్మతులు గురౌవడంతో మంచి నీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కిలోమీటర్ల దూరంలో ఉన్నఆంధ్ర.ఒరిస్సా రాష్ట్రం సరిహద్దు చటావా గ్రామసమీపంలో ఉన్నకలుషి తమైన్న కుండీ వద్దనిల్వ ఉన్న నీరును ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుందనిఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కురుస్తున్న వర్షాలతో వివిధ రకాల జబ్బు లు వ్యాపించే పరిస్థితి నెలకుంటుందని, అంతేకాకుండా ఇ రువవైపుల రోడ్డు మార్గంకావడంతోఏప్పు డు ఎ ప్రమాదం జరుగుతొందన్న భయాందోళన గిరిజనులు చెందుతున్నారు. అధికారులు స్పందించి పితమర్రి గూడలో తక్షణమే మంచినీటి సద్దూపాయంకల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంత ల.మొత్తికీల్లో. సీతమ్మ. తంగుల. బిమాలకొర్ర. జంబావతి.గుంట.నాగమ్మ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజు మావ వియోగం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు మామయ్య ( భార్య తండ్రి) తిరుమలరాజు సూర్యనారాయణరాజు (చిన్నబాబు) మంగళవారం స్వర్గస్తులు అయినారని కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. పార్టీ వర్గాలు ఎమ్మెల్యే మావయ్య చింతిస్తు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బుధవారం విజయనగరం జిల్లా గరివిడి దగ్గర అచ్చుతాపురం గ్రామంలో ఉదయం 9 గంటలకు నిర్వహించబడే ఎమ్మెల్యే మావయ్య అంతక్రియలకు మండలంలో అందుబాటులో ఉన్న 32 గ్రామాలు నాయకులు, కార్యకర్తలు హాజరుకావలసిందిగా మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

# ఎన్నోళ్లో వేచిన కల... ఈనాడే నిజమయ్యే వేళ

# రాచబాటలకు మార్గం సుగమం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు ప్రాజెక్టులకు ఆమోదం

## మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం ఆమోదం

## రూ.77 కోట్లు మంజూరు చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

## వేములవాడ- సిరికొండ రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్ల మంజూరు

## కాళ్లరిగేలా తిరిగి అలసిన ఆ ప్రాంత ప్రజలకు తీపి కబురు అందించిన బండి సంజయ్

## ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.50 కోట్ల మంజూరు

## ఫలించిన 15 గ్రామాల పోరాటం

## రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరిన బండి సంజయ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పోరాడి పోరాడి విసిగిపోయిన వాళ్లకు తీపి కబురు అందిస్తే ఎట్లుంటది? సాధ్యమే కాదని చేతులెత్తేసిన సామాన్యులకు ఆ పని సాధ్యమైతోందని తెలిస్తే ఎట్లుంటది ఊహించని కల నిజమైతే ఎట్లుంటది?. ఇప్పుడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గన్నేరువరం కొత్తపల్లి వేములవాడ సిరికొండ ఆర్నకొండ మల్యాల ప్రాంతాల మధ్యనున్న ప్రజల పరిస్థితి కూడా సరిగ్గా అట్లాంటిదే. ఈ మూడు ప్రాంతాల ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఊహించని తీపి కబురు తీసుకొచ్చారు. అదేమిటంటే గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ అయిన మానేరు నదిపై హైలెవెల్ వంతెనను నిర్మించేందుకు కేంద్రాన్ని ఒప్పించి రూ.77 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. అట్లాగే చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ విస్తరణ పనుల కోసం రూ.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతోపాటు వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.23 కోట్ల నిధులకు ఆమోద ముద్ర వేయించారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 412.36 కి.మీల మేరకు 34 ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రూ.868 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆ నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధి(సీఆర్ఐఎఫ్ కింద తెలంగాణకు మంజూరైన మొత్తం రూ.868 కోట్ల నిధుల్లో ఏకంగా రూ.150 కోట్లు ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికే కేటాయించడం విశేషం. ఆ వివరాల్లోకి వెళితే... మానేరు నదిపై హైలెవల్ వంతెనను నిర్మించాలనేది గన్నేరువాసుల చిరకాల వాంఛ దీనికోసం గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా పోరాడుతూనే ఉన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు రాస్తారోకోలు బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి ఇల్లంతకుంట కొత్తపల్లి కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది చదువు కోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కి.మీల మేరకు రోడ్డు ఏమాత్రం బాగోలేదు. సింగిల్ రోడ్డు కావడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరుతూ స్థానిక ప్రజలు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ధన్యవాదాలు చెబుతున్నారు. వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 76 కి.మీల ప్రయాణం. ఇందులో ఇందులో వేములవాడ నుండి దాదాపు 18.2 కి.మీల మేరకు రోడ్డును నిర్మించాలనేది ఈ ప్రాంత ప్రజల 20 ఏళ్ల కల. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల నుండి ఈ డిమాండ్ వస్తూనే ఉంది. వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి అలసిపోయారు అధికారుల ప్రజా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయారు ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా బండి సంజయ్ కుమార్ వేములవాడ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో స్థానిక ప్రజలను వెంటబెట్టుకుని బీజేపీ నాయకులు ఆయనను కలిసబండి సంజయ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గంలోని రోడ్ల



విస్తరణ నిర్మాణ పనులకు సంబంధించి అనేక ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారు. అందులో వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఇటీవల కేంద్ర మంత్రి గడ్కరీ కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిధులు మంజూరు చేయాలని కోరారు. సానకూలంగా స్పందించిన గడ్కరీ రూ.23 కోట్ల నిధులను మంజూరు చేయడం గమనార్హం. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే కరీంనగర్ నుంచి నిజామాబాదు జిల్లాకు సంజయ్ కు రుణపడి ఉంటామని పేర్కొంటూ మీడియా సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు చెబుతుండటం గమనార్హం

శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటా.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గన్నేరువరం -కొత్తపల్లి వరకు మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణంతోపాటు వేములవాడ- సిరికొండ ఆర్నకొండ %-% మల్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్ర మంత్రి గడ్కరీ ఆ శాఖ ఉన్నతాధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకునేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్నానని తెలిపారు రాజకీయాలకు తావులేకుండా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి అన్ని పార్టీల నేతలను కలుపుకుపోతు అనేక ప్రతిపాదనలను సైతం కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. దశలవారీగా ఆయా ప్రతిపాదనలకు సైతం ఆమోదముద్ర వేయించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వేములవాడ సిరికొండ రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు

### వేములవాడ- సిరికొండ రోడ్డు నిర్మాణానికి

### రూ.23 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు

### ముఖ్యమంత్రి కి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి ధన్యవాదాలు

### తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ముందుకు పోతున్న విషయం విదితమే వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లు బ్రీడ్జీల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగా ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలసి తెలంగాణ రాష్ట్రములోని పలు రోడ్లు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయవ లసిందిగా కోరగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకు వేములవాడపై ప్రత్యేక దృష్టితో వేములవాడ సిరికొండ రోడ్డు సుమారు 18 కిలోమీటర్ల మేర వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామా శివారు 10/02 కిలోమీటర్ల నుండి కొనరావుపేట మండలం మామిడిపల్లి బావుసాయిపేట వట్టిమల్ల భూక్య రెడ్డి తండా మీదుగా ఆజ్మీరా తండా శివారు 28/0 కిలోమీటర్ల వరకు సుమారు 18 కిలోమీటర్ల వరకు 23 కోట్ల కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధి సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయడం జరిగింది ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయ వలసిందిగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని స్వయంగా కలసి కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వేములవాడ నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు

# ప్రత్యేక అవసరాల గల వారిని ఆదుకుంటాం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వము ఆదుకుంటుందని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో ఉపకార నిర్ధారణ క్యాంపు దివాంగులకు 1-18 సంవత్సరాల వయసు పిల్లలకు కొవ్వూరు గవర్నమెంట్ హై స్కూల్ నందు సమగ్ర శిక్షణా ఆధ్వర్యంలో అలింకో సంస్థ ద్వారా అర్హులైన పిల్లలకు ఉపకార నిర్ధారణ క్యాంపు మంగళవారం జరిగింది. ఈ క్యాంపుకు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని హాజరయ్యారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు 3000 పెన్షన్ 6000కు పెంచారని పూర్తి వికలాంగులకు 15000 పెంచామని వికలాంగులకు ప్రత్యేక విద్య వైద్య అందిస్తున్నామని ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారని కూటమి ప్రభుత్వం వికలాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు.సమగ్ర శిక్ష ఎడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఈ శిబిరం ద్వారా అలీంకో సిబ్బంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వారి అవసరానికి అనుగుణంగా ట్రై సైకిల్స్ వీల్ చైర్స్ హ్యాండ్ స్టిక్స్ కాలిపర్స్ వినికిడి యంత్రములు, బ్రెయిలీ కిట్స్ ఎం ఆర్ కిట్స్ మొదలగునవి మంజూరు నకు సిఫార్సు చేస్తారని ఇప్పటి వరకు జరిగిన ఆరు క్యాంపులకి హాజరు కాకుండా మిగిలినవారు 17వ తేదీ తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ కోరుకొండ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందని ఆ క్యాంపు కి హాజరు కావచ్చని ఆమె తెలియజేశారు. ఈ క్యాంపుకు ప్రత్యేక అవసరాలు కలిగిన 125 మంది పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె సునీత పాల్గొన్నారు.



# కోదాడలో వామపక్ష సీనియర్ నేత, సీపీఐ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి గారి స్మారక సభ,

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా,**

కోదాడ లో ని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో జరిగిన వామపక్ష సీనియర్ నేత సీపీఐ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి స్మారక కార్యక్రమం లో ఆయన గురించి ఉద్దేశించి మాట్లాడారు.ఆయన జీవితాంతం చేసిన పార్టీ కి చేసిన సేవలు, ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

ఇటీవల పరమపదించిన ఈ మహానుభావుడి స్మృతిలో నిర్వహించిన సభకు పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానం కలిగిన ప్రజలు ఘనంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గం మంత్రి , భారీ నీటిపారుదల శాఖ, మరియు ఆహార పౌర సరఫరాల శాఖ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యం పూర్తి కావాలంటే బలమైన వామపక్ష స్వరాలు తప్పనిసరిగా. వినిపించాలని , ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అందరూ ఆయన్ని స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని కోరారు.ఇట్టి కార్యక్రమం లో సీపిఐ, సీపీఎం, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# చిలుకూరు మండలం లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా ..**

చిలుకూరు మండలంలో మంగళవారం నాడు జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ,ఈ కార్యక్రమం మండల విద్యా అధికారి మాది గురవయ్య ఆధ్వర్యంలో జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండిఓ గిరిబాబు, ఎమ్మార్వో ధ్రువ కుమార్. కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ,వివిధ పాఠశాలలు చెందినటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు . చిలుకూరు మండలం మొత్తంగా పది మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది .వారిలో టి ఏ జనార్ధన్ రావు స్కూల్ అసిస్టెంట్ , గణితం టి ఎల్ ఎన్ స్వామి, ఫిజికల్ సైన్స్ ఎం సాంసన్, ఇంగ్లీష డాక్టర్ పి.సంజనా కుమారి ,ఎస్సే తెలుగు ఏ భవాని , ఆర్ రామ నర్సయ్య, కే రామాంజనేయులు ,వి పుల్లారావు, జి శైలజ ,వి శ్యాంసుందర్ లు ఉత్తమ ఉపాధ్యాయులు గా పురస్కారం అందుకున్నారు ..ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



# ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు:నీలాగిరి వార్త:సెప్టెంబర్ 16**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని, ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశువులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా నన్ను సంప్రదించండి- కొండా మురళీధర్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజలు ఏ సమస్యలు ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు .ఈరోజు హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి లో తీసుకెళ్తున్నారని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలియజేశారు.



## వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి హుండీ లెక్కింపు

హుండీ ఆదాయం 61 లక్షల 58, 999 రూపాయలు, విదేశీ కరెన్సీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ.ఎ 61,58,999=00 అరవై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది ఆదాయం సమకూరినది. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 316 యూ.ఎస్.ఏ డాలర్లు, 15 యు.ఏ. ఈ దిరమ్స్, 70 కెనడా డాలర్లు, 5 ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఇంగ్లండ్ పౌండ్స్, 100 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ లభించారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం మరియు వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, కురవి కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు టి. వీరన్న, శ్రీ కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఎం.మయూరి, జి. స్రవంతి, శ్రీ ఓ. పూర్ణచందర్, బి. సతీష్, శ్రీ జె. వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్ ఈ.ఓ ఏ.సి శ్రీమతి రామల సునీత ప్రధానార్చకులు భద్రకాళి శేషు లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు శ్రీ జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 160 మంది మర దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ గోవిందరాజు స్వామి దేవస్థానం ధర్మకర్త ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు

- వరియోగుల గోవిందస్వామి అస్తమయం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగర గోవిందరాజుల గుట్ట వద్ద శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం ధర్మకర్త ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాష్ట్ర ప్రభుత్వంతో సన్మాన గ్రహీత . రిటైర్డ్ ఉపాధ్యాయులు గౌరవనీయులు కీర్తిశేషులు వరయోగుల గోవిందస్వామి మంగళవారం ఉదయం 11 గంటలకు మరణించడం జరిగింది శ్రీ గోవిందా శ్రీ గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి తండ్రిగారైన కీర్తిశేషులు వరయోగుల గోవింద స్వామి పార్థివ భౌతిక కాయాన్ని సందర్శించిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పెద్దమ్మ గడ్డ వాస్తవ్యులు హనుమకొండ మల్లయ్య గోవిందరాజస్వామి ప్రధానార్చకుడు వరయోగుల శ్రీనివాస స్వామి వారు ప్రముఖ విచ్చేసి నివాళిని అర్పిస్తూ గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ స్వామి వారిని పరామర్శించి వారి కుటుంబానికి ఆ గోవిందరాజస్వామి మనోధైర్యాన్ని కల్పించి గోవిందరాజ స్వామి వారు వారి కుటుంబానికి అండగా ఉండాలని గోవిందస్వామి పవిత్ర ఆత్మ శాంతించాలని స్వర్గలోక ప్రాప్తి కలగాలని గోవిందరాజుల స్వామి ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి శ్రద్ధాంజలి ఘటించారు.

## యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 16:**

జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్టీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ తూర్పు కళాశాలలో ఓజోన్ దినోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం ను 2025 సెప్టెంబర్ 16 న నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం భూమిపై జీవజాతిని రక్షించే ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం దాని క్షీణత వల్ల కలిగే హానికర ఫలితాల గురించి విద్యార్థులకు తెలియజేయడం.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పోస్టర్ ప్రదర్శన లో పాల్గొని ఓజోన్ ప్రాముఖ్యత, దాని క్షీణతకు గల కారణాలు, పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలపై సృజనాత్మక ఆలోచనలను తమ పోస్టర్లలో ప్రతిబింబించారు.అదేవిధంగా, విద్యార్థులు ఓజోన్ అంటే ఏమిటి, ఓజోన్ పొర క్షీణత వల్ల కలిగే హానికర ఫలితాలు, ఓజోన్ ను ఎలా సంరక్షించాలి అనే అంశాలపై ప్రసంగాలు చేశారు. వారు అల్ట్రావయలెట్ కిరణాలు, గ్లోబల్ వార్మింగ్ చర్మవ్యాధులు పర్యావరణ అసమతౌల్యం వంటి సమస్యలను వివరించారు. అలాగే, ఓజోన్ పొరను క్షీణింపజేసే రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణహిత చర్యలను అనుసరించడం మ సమాజంలో అవగాహన పెంచడం అవసరమని సూచించారు.చివరిగా కళాశాల ప్రిన్సిపల్ డా.వి.రాధిక,రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.కె.స్వప్న, మరియు అధ్యాపకులు డా.ఎల్ హారతి, స్వప్నరాణి,%ూ%. మాణిక్య రేఖ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, పర్యావరణ పరిరక్షణలో మరింత బాధ్యత వహించి, భవిష్యత్ తరాల కోసం స్థిరమైన వాతావరణాన్ని సృష్టించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల అధ్యాపకులు పాల్గొన్నారు.




## సైబర్ క్రైమ్పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.సీపీ సర్ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, సైబర్ బానిసత్వం వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అప్రమత్తతతో ఉండి ఇలాంటి మోసాలకు బలికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు హాజరయ్యారు.



## శబరిమల బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శబరిమల బయలుదేరిన రంగసాయిపేట అయ్యప్ప భక్త బృందం . ప్రతి సంవత్సరం.ఆనవైతిగా జరిగే. .ఓనం పూజా కార్యక్రమానికి16బి9బి25 నుండి 21బి9బి25 వరకు జరుగు నెలవారి.(కన్ని)అయ్యప్ప పూజ దర్శనమునకు బయలుదేరిన అయ్యప్ప భక్త బృందం సభ్యులు కత్తి ఎల్లా గౌడ్. దామర కొండ కరుణాకర్. పోశాల మల్లికార్జున్. అనుమాండ్ల రమేష్. పాల రంజిత్. కలకోట్ల రమేష్. పూసల కిరణ్ . బజ్జూరి వీరేశం. శంకేశి గణేష్. బజ్జూరి విష్ణు. చింతల నారాయణ. బూరా రవి ( మిల్క్) శబరిమలఅయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరడం జరిగింది.



## కయలమందల నాయి బ్రాహ్మణుల ఆపద్బాంధవుడు

మాదారపు నరసమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు

ఆర్థిక సాయం అందజేత

**తల్లాడ, నీలగిరి వార్త, ప్టెంబర్ 16 :**

ఆపద సమయంలో ఆదుకున్న వారే నిజమైన ఆత్మీయులు అన్నారు మహానుభావులు. తల్లాడ గ్రామానికి చెందిన మాదారపు సైదులు ప్రమాదంలో మరణించడం, ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు ఉండడంతో విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సహాయం చేసే గుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ లక్షణం అన్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలానే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందిస్తే ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థిక భారం తీరి, భర్త లేని లోటును కూడా గుర్తు చేయకుండా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు.



## శ్రీ భద్రకాళి దేవాలయం ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన మూగ శ్రీనివాస్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం దేవాలయ ధర్మకర్తగా మూగా శ్రీనివాస్ తో దేవాలయ సహాయ కమీషనర్ కార్య నిర్వహణాధికారి రామల సునీత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్ధకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, హరినాథ్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ భూ, నీల, దేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి. గ్రామదేవతలు(బొడ్రాయి) 15వార్షికోత్సవం మహొత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

27వ డివిజన్.మన గ్రామ.దేవతలు (బొడ్రాయి)ఈ రోజు ఉదయం బోనాలు. పట్నాలు.పూజలు అంగరంగ వైభవంగా కనుల పండుగల జరిగాయి.ఈ కార్యక్రమంలో చింతాకుల సునీల్,బాషపాక సదానందం(ఖల్ నాయక్)కొమ్ము.రాజ్ కుమార్,జారితి రమేష్, ఇప్ప.ఆదినారాయణ,మీసాల ప్రకాష్,యాట. సత్యనారాయణ, జారితి.శ్రీనివాస్, కట్కూరి.చారి బాబు.ఇనుగల.శరత్. పోలేపాక రమేష్ గద్దల .శ్రీనివాస్, గద్దల నవీన్ బాబు.గద్దల అజయ్, చెమాల.సాగర్,శిరబోయిన.మహేష్,పోలేపాక.సుందర్, పోలేపాక. విజయ్, బస్కూరి.గోపి,చింతాకుల.రాధాకృష్ణ, ధనలక్ష్మి,మంద.శోభ, శ్రీదేవి. డివిజన్ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ కళాశాల పూర్తి అయితే పరకాల పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు.




## "సేవ్ ఓజోన్ సేవ్ లైఫ్"

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏవి వి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ప్రపంచ ఓ %తీం౦%జోన్ దినోత్సవం "సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ఓజోన్ క్షీణత దాని యొక్క ప్రభావం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది,. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భుజంగ రెడ్డి వాలంటరీ ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ అన్నది భూమండలానికి సూర్యుని నుండి వచ్చేఅతినీలలోహిత వికిరణాల లను ఓజోను ఒక రక్షణ కవచంగా ఉంటుందని వివిధ రకాల కాలుష్యం ద్వారా అది రంధ్రం పల్చబడటం జరుగుతుందని దాని ప్రభావం మన పైన ముఖ్యంగా చర్మ వ్యాధులు ,క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తాయని కావున మనమందరం పర్యావరణాన్ని రక్షించాలని చెట్లను విరిగా పెంచాలని అన్నారు.అలాగే కొడిమల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అల్ట్రా వైలెట్ రేసెస్ ముఖ్యంగా క్లోరో ఫ్లోరో(%షటష%) కార్బన్స్ వాయువులద్వారా ఇది క్షీణిస్తుందని మరియు వాహనాలు మరియు పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం (నైట్రోజన్ ఆక్సైడ్ద్వారా )ఇది పల్చబడుతుందని కావున ప్రతి ఒక్కరు కాలుష్య నివారణలో తమ వంతు కృషి చేయాలని గొడుగులతో ఒక సింబాలిక్ గా మనకు సూర్యుని ఎండ నుండి ఎలా అయితే కాపాడుతుందో గొడుగు అలాగే సూర్యుని నుండి వచ్చే అల్ట్రా వైలెట్ రేసెస్ నుండి భూమిని ,మనల్ని ఈ ఓజోను పొర పరిరక్షిస్తుందని కావున ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బరుపాటి గోపి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎస్ అనిత,రమేష్, సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్ ,సాకేత్ ,రాజకుమార్, సాత్విక్, చిరంజీవి, సాయి హర్షిత్, నవ్య, చందన ,మన్విత, సాత్విక, మిన్ను తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎం గారిని కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్‌పర్తి చింతల్‌పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖఖణూా%) గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా %ూ==% ను అనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎం కి విజ్ఞప్తి చేసారు.వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు ఘణపూర్ దేవాలయాన్ని, నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎంని కోరారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేసారు.



## కాలుష్యాన్ని నివారిద్దాం ఓజోన్ పొరను పరిరక్షిద్దాం

### ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి

### నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

నేలకొండపల్లి, నీలగిరి వార్త, సెప్టెంబర్ 16:

వివిధ రకాల కాలుష్యాలను తగ్గించి పర్యావరణాన్ని తద్వారా ఓజోన్ పొరను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవ కార్యమాన్ని రసాయన శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం యొక్క థీమ్ "సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ వరకు" గా నిర్ధారించారన్నారు. ఓజోన్ పొర పరిరక్షణకు సంబంధించిన పర్యావరణ సమస్యలను గుర్తించడంలో సైన్స్ పాత్రను, మరియు ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రపంచవ్యాప్తంగా తీసుకుంటున్న చర్యలను ఈ థీమ్ తెలియజేస్తుందని,ఇది ఓజోన్ పొర క్షీణతపై శాస్త్రవేత్తలు అందించిన సమాచారమన్నారు. ఈ థీమ్ శాస్త్రవేత్తల హెచ్చరికలు, మరియు ఈ సమస్యపై అవగాహన కల్పించడంలో శాస్త్రీయ జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుందని తెలిపారు.శాస్త్రీయ ఫలితాల ఆధారంగా ఈ థీమ్ ద్వారా, శాస్త్రీయ ఆవిష్కరణలు ఎలా ప్రపంచవ్యాప్త చర్యలకు దారితీస్తాయో, మరియు ఓజోన్ పొర పరిరక్షణకు సైన్స్ మరియు ప్రపంచవ్యాప్త సహకారం ఎంత కీలకమో తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ, బాధ్యతాయుత జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. కాలుష్య రహిత పర్యావరణాన్ని,సమాజాన్ని రాబోయే తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఆంగ్ల భాష, కంప్యూటర్ నైపుణ్యాలను నేర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.



నగదు ప్రోత్సాహకాల ప్రదానం అనంతరం జయోస్తు జనయిత్రి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బీఎస్సీ ఎంపీసీఎస్ విద్యార్థిని షేక్ రిజ్వానాకు ప్రతీ నెల ఇచ్చే ఒకవేయి రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతిని డాక్టర్ శ్రవణ్ కుమార్ అందజేశారు. అదేవిధంగా రిజ్వానా రాసిన పద్యాలను అచ్చు వేయించి పుస్తక రూపంలోకి తీసుకొస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఆరోగ్య విస్తరణాధికారి చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వీరన్న, నేలకొండపల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వర రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులు రామకృష్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్లి స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, తదితరుల తోపాటు పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధికి ఏర్పాటు చేసినది పరకాల ఇందిరా మహిళా డైరీ

### కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిజాయితీ, నిబద్ధత, మన పెట్టుబడి ద్వారా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నాం.మంగళవారం పరకాల పట్టణం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ఇందిరా మహిళా డైరీ దామెర ఆత్మకూరు నడికుడా పరకాల మండలాల గ్రామస్థాయి, ప్రాదేశిక స్థాయి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు అవగాహన సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలోనా మీకు ఈ కింది డైరీ పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు ఈ డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీని అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజానికి ఆరోగ్యపరమైన జీవితాన్ని అందించడమే పరకాల ఇందిరా మహిళా డైరీ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం దూపకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను దేశాయిపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వరంగల్ రామ్కి లో నూతన కలెక్టర్ ఆఫీస్ సందర్శించిన కొండా మురళీధర్ రావు గారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు మాట్లాడుతూ నూతన కలెక్టర్ ఆఫీస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు.పేదల కల సహకారం అయ్యేలా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా కొండ మురళి తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే మా లక్ష్యం అని కొండా మురళి తెలిపారు.



## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు పూతల చిన్నం నాయుడు అన్నారు చీడికాడ సచివాలయంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కుటుంబ ప్రభుత్వం విశేషం గుర్తు చేస్తుందని అదే విధంగా రైతులకు ఆటోవాలాలకు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు సచిబలై సిబ్బంది కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఏబీఎన్ పిఆర్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు రక్తదానం మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చని, కొవ్వూరు ఏబీఎన్ పిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం రామ్మోహన రావు అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రుల రక్తనిధి, కళాశాల జాతీయ సేవపదకం, ఉన్నత భారత్ అభియాన్ శాఖల ఆధ్వర్యంలో కొవ్వూరు ఏబీఎన్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మంది కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డా. పై సుజాత మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తం నుండి ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్లెట్, వేరుచేసి అవసరమైన వారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత భారత్ కో ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డా. రమేష్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రొగ్రమ్ ఆఫీసర్ వై రవీంద్ర, బి.సత్యనారాణయణ, ఎన్.శివన్నారాయణ, పి ఎస్ ప్రవీణ్, ప్రభుత్వ రత్నానిది ప్రతినిధులు కె.ఏ నీలిమ, జి అరుణ్ కుమార్, ఎం రాజేష్ సి హెచ్ మంగాదేవి, వై నవీన్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# రంగాచారి విగ్రహానికి ఘనంగా నివాళులు

## తెలంగాణసాయుధ పోరాట యోధుడు రంగాచారి

**ఉమ్మడిజిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు. పనిహారం రంగాచారి విగ్రహాన్ని ఘన నివాళులర్పించిన. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ . ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని. లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని అట్లాగే కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వెట్టిచాకిరి రద్దు భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆమె అన్నారు నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని పైగా పోరాటాన్ని హిందూ ముస్లిం. మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వము చేస్తుందని ఆమె అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారిని అలాంటి వారసులు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి గారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య ఈశ్వర్ బాలరాజ్. సాయ గౌడ్ హనుమాన్లు. సాయిలు రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ రాజశేఖర్ సంపత్ రాములు. వెంకట్ గౌడ్ ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.




# పల పంచామృత రుద్రాభిషేకం

## ఆర్ధ్రానక్షత్ర పర్వకాలాన్ని పురస్కరించుకొని

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీల గిరి వార్త..**

కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ భవానీ సమేత తారాగ్రహమండలేశ్వర స్వామి వారికి భక్తులచేత సామూహిక విశేష ఫలపంచామృత రుద్రాభిషేక పూజామహోత్సవము వైభవంగా జరిగినది. ఇట్టి కార్యక్రమములో అర్చకులు,ఆలయకమిటి,శ్రీ భవానీ మహిళా సేవాసమితి సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ (ఆలయ ప్రధానార్చకులు),(సెల్- 8885299917).ఆలయ కమిటి : సుతారి అంజయ్య (అధ్యక్షులు)సెల్: 9441954494 బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధానకార్యదర్శి)సెల్: 9951053181బెల్దె విశ్వనాథం. (కోశాధికారి)సెల్: 9848149611 మరియు కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.





# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు 1000/- జరిమానా

**జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు**

**శిక్షలతోనే సమాజంలో మార్పు.**

**నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను పిపి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



హత్యకు కారణమైన నిందుతుడీకి జీవిత ఖైదు 1000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి నీరజ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు వివరాల మేరకు జూలపెల్లి మండలం తెలీకుంటకు చెందిన మరిపెల్లి రాజయ్య తండ్రి మల్లయ్య వయస్సు 64అనే వ్యక్తి వేములవాడశివారులో మామిడితోటలో తోటకాపరిగా పని చేసుకుంటూన్నాడు అతనితో పాటు మంత్రి ఆనందం తండ్రి నర్సయ్య గ్రామం చింతల్ ఠాణా కూడా తోటలో తోట కాపరిగా పని చేస్తున్నాడు పని విషయంలో రాజయ్య మరియు ఆనందం మధ్య ఎప్పుడు గొడవ జరిగేది తోటపని మరియు వంట పని రాజయ్య ఒక్కడే చేసేవాడు ఇట్టి విషయంలో రాజయ్య ఆనందంను తిట్టేవాడు రాజయ్య తిడుతున్న విషయం ఆనందం మనుసులో పెట్టుకొని రాజయ్యను చంపాలానే ఉద్దేశ్యంతో తేదీ 29ఏప్రిల్ 24 రోజున రాత్రి రాజయ్య రూమ్ బయట తింటున్న సమయంలో ఆనందం అప్పటికే రెడీగా పెట్టికున్న ఇనుపపారాతో రాజయ్య తల పై భాది చంపాడు

ఈకేసులో రాజయ్య కొడుకు అయినటువంటి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడు రిమాండ్ కు పంపించడం జరిగింది తరువాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్ సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఆనందం కి జీవిత ఖైదీతో పాటు1000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన విచారణ అధికారి సీఐ వీరప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు కోర్టు కానిస్టేబుల్ మహేందర్ సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు

# వేములవాడ రాజన్న సేవలో ప్రముఖ సింగర్ వరం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని ప్రముఖ తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి దర్శనానికి ముందుగా కోడె మొక్కులు చెల్లించు కున్నారు అందరిని చల్లగా చూడు స్వామి అంటూ వేడుకున్నట్లు తెలిపారు అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఇచ్చట ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు




# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చర్చలు సఫలం

**ఊపిరి పీల్చుకున్న విధ్యార్థులు వారి తల్లిదండ్రులు బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఏస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాలకు చెందిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులో జాప్యంతో కళాశాల యాజమాన్యాలు ఇచ్చిన బంధు పిలుపుతో పలు సమస్యలు ఉత్పన్నం కాకుండా జటిలం కాకుండా విధ్యార్థులు రోడ్డున పడకుండా కళాశాల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు విజయవంతం కావడం సంతోషకరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు 8 వేల కోట్ల చెల్లింపులో వాయిదాల పద్ధతుల్లో చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పలువురు మంత్రులు ఇచ్చిన హామీ మేరకు కళాశాలల యాజమాన్యాలు అంగీకరించి సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించడంతో విధ్యార్థులు వారి తల్లి తండ్రుల్లో ఏర్పడిన భయాందోళన తొలగి పోవడం సంతోషకరమని నరేందర్ అన్నారు కళాశాల యాజమాన్యాల మధ్యన ప్రభుత్వ ప్రతినిధులు మధ్యన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులో వాయిదా పద్ధతుల్లో చెల్లిస్తామని కుదిరిన ఒప్పందం అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా యాజమాన్యాలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రభుత్వం తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవుఅని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.చాగల్లు ఎంపీడీవో కార్యాలయం నందు సర్వ సభ సమావేశం ఎంపీపీ మట్ట వీరస్వామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు

కార్యక్రమం అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులు విధానాలను, వీధిలైట్లు, నీటి, విద్యుత్ విద్య వ్యవస్థ , రోడ్ల సమస్యలు,పై ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధికారులను వివరాలుఅడిగితెలుసుకున్నారుఅనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామ సెక్రటరీలు గ్రామంలో కొన్ని డ్రైనేజీ కాలువలు వంటి పనులను ప్రత్యేక శ్రద్ధతో చేయాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అని అన్నారు అలాగే పలు శాఖలలో అధికారులు గ్రామ అభివృద్ధి పని విధానాలపై నత్త నడక వహిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మండిపడ్డారు, అనంతరం పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ అభివృద్ధి పట్ల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, ఎంపీపీ మట్ట వీరస్వామి, కూటమి నాయకులు ఎమ్మార్వో మేరీ కం, ఎంపీడీవో శ్రీదేవి, గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు.పాల్గొన్నారు.




# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర విభాగం భారీగా వేడుకలు

**సెప్టెంబర్ 17 నుంచి 15 రోజుల పాటు సేవా పక్షం కార్యక్రమం**

**వేములవాడ బీజేపీ పట్టణ శాఖ**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర విభాగం భారీగా వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి 15 రోజుల పాటు లిసేవా పక్షంలికార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రతాప్ రామకృష్ణ తెలిపారు రేపు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కోరారు ప్రతి ఒక్కరూ మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపాలి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి అని ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమన్లు బిల్ల కృష్ణహరి రేగుల రాజకుమార్ గుడిసె మనోజ్ వివేక్ రెడ్డి జవ్వాజి రాజశేఖర్ కట్కం శ్రీనివాస్ కోలా దన్ను అన్నం నరసయ్య నేరెళ్ల సాయి బుర్ర మనీష్ మెరుగు లక్ష్మి రాజం శ్రీకాంత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్ పంపిణీ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీల గిరి వార్త...**

కామారెడ్డి రోటరీ క్లబ్ కామారెడ్డివారి ఆధ్వర్యంలో పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో దివ్యాంగులైన పిల్లలకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ పంపిణీ స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు పీపుల్స్ ఫర్ ఇండియా వారి సహకారంతో నేడు గర్గుల్ ప్రాంతంలోని దివ్యాంగులైన పిల్లలకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ ని పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి దేవునిపల్లి ఎస్ ఐ రంజిత్ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మరియుసదాశివనగర్ %వీజూ% యోసెఫ్ మాట్లాడుతూ నేడు స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో గర్గుల్ లో దివ్యాంగులైన పిల్లలకు నేడు వీల్ చైర్స్ మరియు బెడ్స్ పంపిణీ చేయడం వలన వారి కనీస సౌకర్యాలకు ఇవి ఎంతగానో తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఎస్సై రంజిత్ మరియు %వీజూ% యోసెఫ్ ఇలాంటి కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు ఎల్లప్పుడు నిర్వహిస్తారని దీని ద్వారా చాలామంది ప్రజలకు మేలు కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ , రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , ఎంఈఓ యూసఫ్ , రోటరీ ప్రెసిడెంట్ శంకర్ సెక్రటరీ కృష్ణహరి , రమేష్ రోటరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదిగా పత్రాలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ కు పత్రాలు అందజేశారు. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతిస్తూ సింగరేణి సంస్థకు జారీచేసిన లైసెన్సులను ఎన్. బలరామ్ అందుకున్నారు. హైదరాబాద్ లోని టీ హబ్ లో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్ సమావేశంలో ఈ పత్రాలను అందజేశారు. గత మార్చి నెలలో కేంద్ర గనుల శాఖ నిర్వహించిన కీలక ఖనిజాల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ పనిని దక్కించుకుంది. దీనికి సంబంధించిన లైసెన్సు, సర్టిఫికెట్లను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి బలరామ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కీలక ఖనిజ రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలన్నారు. దేశంలో కీలక ఖనిజ రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణకు వేలంపాటలో విజేతలైన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీ.ఎండీ ఎన్. బలరామ్ తోపాటుగా తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, సింగరేణి డైరెక్టర్ పి.పి కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ ఆర్ అండ్ డి కనకయ్యలు పాల్గొన్నారు.



# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

## - షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు

దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారిటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లొ కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపొవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.

# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు ?4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన ?4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది.



# పాకిస్థాన్‌కు ఉన్న పరువు కూడా పోయింది

పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ తన గౌరవాన్ని కోల్పోయిందని తెలిపాడు. ఆ జట్టులో నాణ్యత లోపించిందని, భారత్‌కు కనీసం పోటీ కూడా ఇవ్వలేదని అభిప్రాయపడ్డాడు. ఆసియాకప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. గత ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 7 వికెట్లతో భారత్ ఓడించింది. ఈ మ్యాచ్‌పై తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడిన గంగూలీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాక్ మ్యాచ్‌ను 15 ఓవర్లు మాత్రమే చూశానని, ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ వీక్షించానని చెప్పాడు. 'పాకిస్థాన్ జట్టు ఏ దశలోనూ కనీస పోటీ ఇవ్వలేదు. అసలు ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లే లేరు. టీమిండియా మాత్రం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే టోర్నీలో రాణిస్తోంది. ఆసియా కప్ 2025లో టీమిండియా.. పాకిస్థాన్‌తో పాటు మిగతా అన్ని జట్ల కంటే కూడా భారత్ ఎంతో ముందంజలో ఉంది. భారత్ ఎప్పుడూ అత్యుత్తమ జట్టే. ఈ మ్యాచ్ ఫలితం చూసి నేనేం ఆశ్చర్యపోలేదు. వాస్తవానికి ఈ మ్యాచ్‌ను నేను తొలి 15 ఓవర్లు మాత్రమే చేశాను. ఆ తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ చూశాను. భారత్, పాక్ మ్యాచ్‌లు అంటే గతంలో మాది ఉత్కంఠగా సాగడం లేదు. భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వడం లేదు. మ్యాచ్‌లన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల కంటే, భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌లు ఆసక్తిగా ఉంటున్నాయి. చివరకు భారత్, అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు కూడా ఉత్కంఠగా సాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్-పాక్ మ్యాచ్‌కు ఇంత హైప్ అవసరం లేదు. ఇప్పుడంతా ఏకపక్షమే.'అని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

# నిన్ను నగ్నంగా చూడాలని ఎవరూ అనుకోరు

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిల్లెస్పి



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ ఇటీవల ఇచ్చిన స్టేట్?మెంట్ క్రీడావర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 2025 యాషెస్ సిరీస్? సిరీస్?లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ బాదకపోతే మెల్?బోర్న్? మైదానంలో నగ్నంగా నడుస్తానంటూ హాట్ కామెంట్స్ చేశాడు. హెడెన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే దీనిపై తన మాజీ సహచర ఆటగాడు జేసన్ గిల్లెస్పి స్పందించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న గిల్లెస్పి, హెడెన్ బోల్డ్? స్టేట్?మెంట్?ను ప్రస్తావించాడు. దీనిపై ఆతడు ఫన్నీగా రియాక్ట్ అయ్యాడు. హెడెన్ మైదానంలో నగ్నంగా నడవాలని ఎవరూ కోరుకోవడం లేదని అన్నాడు. అలాగే గతంలో హెడెన్ తనతో చేసిన ఛాలెంజ్?ను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. బంగ్లాదేశ్?లో బంగ్లా జట్టుపై టెస్టు మ్యాచ్?లో డబుల్ సెంచరీ చేసినప్పుడు కూడా హెడెన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడని గుర్తుచేశాడు. "గతంలో బంగ్లాదేశ్?తో మ్యాచ్ సందర్భంలో డబుల్ సెంచరీ బాదినప్పుడు కూడా హెడెన్ నాతో ఇలాగే ఛాలెంజ్ చేశాడు. నేను 70 - 80 స్కోర్ వద్ద ఉన్నప్పుడు, 'నువ్వు సెంచరీ లేదా డబుల్ సెంచరీ బాదితే నేను నగ్నంగా తిరుగుతా' అని అన్నాడు. దీనికి నేను 'ఓకే, కానీ మనం ఇప్పుడు ముస్లిం దేశంలో ఉన్నామని నువ్వు గుర్తుంచుకో. అలాంటివి ఇక్కడ వర్కౌట్ అవ్వవు' అని అతడికి చెప్పాను. నిజంగా చెప్పాలంటే, హెడెన్ నిన్ను బట్టలు లేకుండా చూడాలని ఎవరూ అనుకోవడం లేదు" అని గిల్లెస్పి ఓ పాడ్?కాస్ట్?లో తెలిపాడు.కాగా, గిల్లెస్పి ఈ పాడ్?కాస్ట్?లో ప్రస్తావించిన మ్యాచ్ 2006లో చిట్టగాంగ్ వేదికగా జరిగింది. ఈ మ్యాచ్?లో నెం 3 స్థానంలో బ్యాటింగ్?కు వచ్చిన గిల్లెస్పి 425 బంతుల్లో 201 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్?ను ఆసీస్ 80 పరుగులు, ఒక ఇన్నింగ్స్ తేడాతో దక్కించుకుంది. క్రికెట్?లో యాషెస్ సిరీస్? అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్. ఇందులో ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ జట్లు ఐదు టెస్టు మ్యాచ్?ల్లో తలపడుతాయి. 2025 ఎడిషన్ సిరీస్? ఈ నవంబర్ 21న ప్రారంభం కానుంది. ఈ సిరీస్?కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మ్యాథ్యూ హెడెన్ హాట్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. ఈ సిరీస్?లో రూట్ సెంచరీ బాదకపోతే తాను మెల్?బోర్న్ క్రికెట్ గ్రౌండ్?లో నగ్నంగా నడుస్తానని రీసెంట్?గా ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?లో అన్నాడు. దీనిపై హెడెన్ కుమార్తె కూడా స్పందించింది. తన తండ్రి హాట్ కామెంట్ చేయడంతో, రూట్ సెంచరీ నమోదు చేయాలంటూ ఇంగ్లాండ్? బ్యాటర్?కు రిక్వెస్ట్ చేసింది.కాగా, ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్?లో సూపర్ ఫామ్?లో ఉన్నాడు. కానీ, ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్?లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క శతకం లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ ఛాలెంజ్ విసిరాడు.ఇఃస్థానాలు ఎగబాకింది. హర్లీన్ డియోల్ ర్యాంకింగ్‌లో 5 స్థానాలు ఎగబాకి ప్రతీకా రావల్ కంటే ఒక స్థానం వెనుక, 43వ స్థానంలో ఉంది. ఐసీసీ మహిళల వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మాత్రమే టాప్ 10లో ఉంది. ఆమె 3 స్థానాలు దిగజారినప్పటికీ, 7వ స్థానంలో కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ ర్యాంకింగ్స్ మహిళల వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టుకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధానా నెంబర్ 1 స్థానంలో ఉండటం జట్టుకు చాలా బలం.



# యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు ఈడీ సమన్లు

బెట్టింగ్ యాప్ కేసు, సహారా గ్రూప్ అంబీ వ్యాలీ ప్రాజెక్ట్‌లోని రూ. 300 కోట్ల ఆస్తుల వ్యవహారానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో టీమిండియా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్ ఈడీ ముందు విచారణకు హాజరుకావాలని వారికి నోటీసులు అందాయి. యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలు పలు బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేశారని తేలడంతో నోటీసులు అందాయి. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్ తో కేసు ముడిపడి ఉన్నందున మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ వారి స్టేట్మెంట్లను రికార్డు చేయనుంది. మనీలాండరింగ్ కేసులో ప్రముఖ నటుడు సోనూ సూద్ కు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. ఆయనను సెప్టెంబర్ 24న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సూచించింది.ఇదిలా ఉండగా.. గతంలో శిఖర్ ధావన్, సురేష్ రైనాలకు కూడా ఈడీ సమన్లు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు వారిద్దరిని ఈడీ విచారించింది. వీరు ఎందుకు ఈ యాప్‌ను ప్రచారం చేశారు, వారికి ఎంత డబ్బు లభించింది, యాప్‌తో వారికి ఉన్న సంబంధాలు ఏమిటి అనే విషయాలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇప్పుడు ఇదే కేసులో యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలను కూడా ఈడీ విచారించనుంది. ఈ కేసులో క్రికెటర్ల ప్రమేయంపై మరింత సమాచారం కోసం ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ విచారణల తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు- సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం.
సినిమా హిస్టరీ బుక్స్
కాంతార' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.



## ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ జత కుదరిందంటూ మూవీ టాక్




## మళయాల స్టార్ మోహన్‌లాల్ వృషభ

### 18న విడుదల కానున్న టీజర్

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు- టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు- తెలిపారు. ఈ సినిమా కథ పురాణాల నేపథ్యంలో, తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగపూరిత పోరాటంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నంద కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్నారు.




## మిరాయ్..మహాబలుడు కాపీయా తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీల్రో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు-, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ-÷-వట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు.

# పవన్ కళ్యాణ్ ఓజికి హైప్

### ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్



టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజి'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷-లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్‌లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.




## కూలీ ఓఎస్‌టి విడుదల

రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ. ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున విలన్ పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగుతో పాటు- తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా నుంచి పాటలతో పాటు- వీడియోలను ఒక్కొక్కటిగా యూట్యూబ్ వేదికగా వదులుతున్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ ఒకిజినల్ సౌండ్ ట్రాక్ విడుదల చేశారు.

